అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



ఎన్టీఆర్ కాలనీలో గాంధీకి స్వాగతం పలుకుతున్న మహిళ

రాయదుర్గం: తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే విజయాన్ని అందిస్తాయని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్‌కాలనీ, తాజ్‌నగర్, సోఫాకాలనీలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ రూపురేఖలే మార్చివేశామన్నారు. ఐటీకారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతం ఉండడంతో రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్లు,లింకురోడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మెట్రో సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తేనున్నామన్నారు.బీఆర్‌ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, సత్యనారాయణ, రాజు నాయక్, చెన్నంరాజు, విష్ణు, జంగయ్యయాదవ్, నరేష్, సతీష్, అంజమ్మ, రాజుముదిరాజ్, జగదీశ్, రమేష్‌గౌడ్,గోవింద్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో అభ్యర్థి గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, నాయకులు

బీఆర్‌ఎస్‌లో చేరిన గోపన్‌పల్లి యువకులు

యువ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి నాయకత్వంలో పెద్ద సంఖ్యలో యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రేన్ ద్వారా గజమాలతో ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను వారు సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ సముచితస్థానం కల్పిస్తామన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు తథ్యం

హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడాకాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గాంధీకి సోమవారం మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. హుడా కాలనీ 1, 2, గంగారం విలేజ్, శాంతినగర్, సుభాష్‌నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్, మంత్రి కెటీఆర్‌ల సహకారంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు.



గచ్చిబౌలి డివిజన్‌లో భారీ గజమాలతో గాంధీని సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మియాపూర్‌లో..

మియాపూర్ : సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టెలికామ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ టెలికామ్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం బీఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి గచ్చిబౌలి డివిజన్‌లో తిరుగులేదన్నారు. ఈ సందర్భంగా టెలికామ్‌నగర్‌లోని పార్కులో వాకర్స్,ప్రజలతో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనుపటేల్, నరేష్, రమేష్‌గౌడ్, అజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



టెలికామ్‌నగర్ పార్కులో ..

ఐదు నామినేషన్లు తిరస్కరణ

బరిలో 36 మంది అభ్యర్థులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 41 మంది అభ్యర్థులు 66 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా ఐదుగురి నామినేషన్లను తిరస్కరించామని శేరిలింగంపల్లి రిటర్నింగ్ అధికారి బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ పత్రాలు లేకపోవడంతో ఐదుగురు అభ్యర్థుల ఆరుసెట్ల నామినేషన్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. వయస్సు తక్కువగా ఉండటంతో రాష్ట్రీయ జన మోర్చ అభ్యర్థి షేక్ సైఫ్, ప్రపోజర్ల సంతకాలు అందించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి పి.మాధవిలత, ప్రతిపాదికుల వివరాలు, సంతకాలు అందించకపోవడంతో అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి ఆకుల చంద్రశేఖర్ యాదవ్, రిజిస్టర్ చేయని పార్టీకి అవసరమైన ప్రతిపాదికులు, సంతకాలు అందికపోవడంతో బహుజన రిపబ్లిక్ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థి ఎం.సామ్యూల్, ఒక్క ప్రతిపాదికుని సంతకం తక్కువగా ఉండటంతో స్వతంత్ర అభ్యర్థి దొడ్డ విజయ్‌కుమార్‌ల నామినేషన్లను తిరస్కరించినట్లు ఆర్‌ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన, స్వతంత్ర అభ్యర్థులు 33 నామినేషన్లు రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందాయి.

ఎన్నికల పరిశీలకుల నియామకం



ఐఏఎస్ అధికారిణి శిల్పా గుప్తా



ఐఆర్ఎస్ అధికారి జనార్దన్



ఐపీఎస్ అధికారి అజిత్‌సింగ్ యాదవ్

గచ్చిబౌలి: ఎన్నికల సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముగ్గురు ఎన్నికల పరిశీలకులను నియమించింది. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా ఐఏఎస్ అధికారిణి శిల్పా గుప్తా (ఫోన్.నెం.7842404999), ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి ఎస్.జనార్దన్ (9030162777), ఎన్నికల పోలీసు పరిశీలకులుగా ఐపీఎస్ అధికారి అజిత్‌సింగ్ యాదవ్ (7842173999)లను నియమించింది. ఎన్నికల సాధారణ పరిశీలకులు శిల్పాగుప్తా ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని శేరిలింగంపల్లి ఆర్‌ఓ బి.శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సందేహాలు ఉన్నా అభ్యర్థులు సంబంధిత అధికారులతో నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

బీఆర్‌యస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ, పీజేఆర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌యస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సోమవారం ఎన్నికల కార్యాచరణపై స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ చర్చించారు.బీఆర్‌యస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. పోలింగ్ బూత్‌లలో ఇన్‌చార్జిలను నియమించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశీనాద్‌యాదవ్, శివరాజ్‌గౌడ్, జగదీష్, వెంకటేష్, రాములు గౌడ్, మల్లేష్, అంబా భవాని, అరుణకుమారి పాల్గొన్నారు.

కార్తీకమాసం.. ప్రత్యేక పూజలు



రాయదుర్గం: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని చంద్రమౌళీశ్వరాలయంలో ఏర్పాట్లు చేశారు .మంగళవారం నుంచి డిసెంబర్ 12వ తేదీ ఉత్సవాలను నిర్వహిస్తారు. నిత్యం ఉదయం 6.30 గంటలకు ఆలయంలో మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలను నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపం నిర్వహిస్తారు. ఈనెల 26న సాయంత్రం 6 గంటలకు జ్వాలాతోరణ ప్రదక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 27వ తేదీన కార్తీక పౌర్ణమి సత్యనారాయణ స్వామి వ్రతం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు

హఫీజ్‌పేట్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు జోరుగా సాగుతున్నాయి. సోమవారం మియాపూర్ సితార హోటల్‌లో క్రిస్టియన్, మైనార్టీ, మాతృశ్రీనగర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనాలు, చందానగర్‌లోని వేమన కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి శేరిలింగంపల్లి అభ్యర్థిని గెలిపించి కానుకగా ఇవ్వాలన్నారు.

మాతృశ్రీనగర్‌లో..

మియాపూర్ మాతృశ్రీనగర్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు కాలనీవాసులు మద్దతు తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆయనను సత్కరించి తమ ఓటు హస్తం గుర్తుకే వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

చందానగర్‌లో...

చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన వీకర్ సెక్షన్‌లో హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితగౌడ్ ఇంటింటి ప్రచారం చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు.

ఎలక్ట్రోడ్ పదార్థాల అభివృద్ధిపై హెచ్‌సీయూ, టీఐఎఫ్ఆర్ పరిశోధన

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ హైదరాబాద్ (టీఐఎఫ్ఆర్)లు మరింత సహకారంతో పనిచేయాలని నిర్ణయించాయి. అందులో భాగంగా సోడియం-అయాన్ బ్యాటరీల కోసం ఫాస్ట్‌చార్జ్-డిశ్చార్జ్ ఎనర్జీ స్టోరేజ్ అప్లికేషన్లు ఉన్న ఎలక్ట్రోడ్ పదార్థాలను అభివృద్ధి చేసేందుకు పరిశోధనలు చేశాయి. ఈ రెండు సంస్థల ప్రతినిధులు కలిసి చేసిన పరిశోధనను జర్నల్ ఆఫ్ ఎనర్జీ స్టోరేజ్‌లో ప్రచురించడం విశేషం. ఈ పరిశోధన హెచ్‌సీయూ పరిశోధక విద్యార్థి ఆర్యసోహన్, ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ ఫిజిక్స్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎలక్ట్రానిక్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ (సీఏఎస్ఈఎస్‌టీ) ఫ్యాకల్టీ డాక్టర్ ఇంగ్ ప్రతాప్‌కొల్లు కలిసి ఈ పరిశోధన పూర్తి చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హఫీజ్‌పేట్: ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం చందానగర్‌లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం, కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్‌లు హాజరయ్యారు. గేటెడ్ కమ్యూనిటీల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదు అవుతుందన్నారు. అనంతరం ఓటు హక్కు..జన్మ హక్కు అనే దానిపై కరపత్రాలు, ప్రచార రథంను ఆవిష్కరించారు.

గీతంలో పీహెచ్‌డీకి దరఖాస్తుల ఆహ్వానం

తుది గడువు నవంబర్ 20

పటాన్‌చెరు టౌన్: గీతం విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్‌డీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.గీతం హైదరాబాద్, విశాఖపట్టణం, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్,సైన్స్, ఫార్మసీ ,మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్, న్యాయశాస్త్రం, పబ్లిక్ పాలసీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ కోర్సులో చేరిన పరిశోధక విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలు, నెలవారీ రూ.40 వేల మూర్తి ఎక్సలెన్స్ ఫెలోషిప్, పత్ర సమర్పణ, వివిధ సదస్సులలో పాల్గొనడానికి వీలు కల్పించడంతో పాటు, ఇంటర్న్‌షిప్ టీచింగ్ అసిస్టెంట్ల ద్వారా 'చదివేటప్పుడే సంపాదించుకునే' అకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆయా కోర్సులకు దరఖాస్తు చేయాలనుకునే వారికి సంబంధిత డొమెన్‌లో కనీసం 75 శాతంతో నాలుగేళ్ల డిగ్రీని కలిగి ఉండాలని, లేదా సంబంధిత డొమెన్ మాస్టర్స్‌లో మూడేళ్ల డిగ్రీని 55 శాతంతో కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోగా సమర్పించాలని, ప్రవేశ పరీక్షను ఆన్‌లైన్‌లో డిసెంబర్ 10న నిర్వహిస్తామని, తుది ఫలితాలను జనవరి 12, 2024న వెల్లడిస్తామని తెలియజేశారు.

పార్ట్ టైం జాబ్ పేరుతో..

- సైబర్ వలలో ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు
- ఒకరు రూ.3 లక్షల 55 వేలు, మరొకరు రూ.7లక్షల 48 వేలు

పటాన్‌చెరు టౌన్: పార్ట్ టైం జాబ్ పేరుతో వచ్చిన మెసేజ్‌కు స్పందించి సైబర్ వలలో పడిన ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు రూ.3 లక్షల 55 వేలు, మరొకరు రూ.7 లక్షల 48 వేలు పోగొట్టుకున్న సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్ పరిధిలోని బృందావన్ కాలనీకి చెందిన కొమ్ము కృష్ణకు పార్ట్‌టైం జాబ్ పేరుతో నవంబర్ 2 వ తేదీన వచ్చిన మెసేజ్‌కు స్పందించి తన వివరాలను నమోదు చేసి నగదు పెడుతూ అపరిచిత వ్యక్తి ఇచ్చిన టాస్క్ లు చేస్తూ మొత్తం మూడు లక్షల 55 వేలు పెట్టాడు.తాను పెట్టిన నగదుతో పాటు కమిషన్ ఇవ్వాలని అడగడంతో అపరిచిత వ్యక్తి స్పందించలేదు. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి ముందుగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి సోమవారం అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో 7 లక్షల 48 వేలు..

అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తికి పార్ట్‌టైం ఉద్యోగం పేరిట నవంబర్ 4వ తేదీన మెసేజ్ వచ్చింది.దీంతో బాధితుడు తన వివరాలను నమోదు చేసి అపరిచిత వ్యక్తి చెప్పిన విధంగా ముందుగా రూ.2000 చెల్లించి, టాస్కులు చేస్తూ వచ్చాడు. అయితే అపరిచిత వ్యక్తి పెట్టిన నగదును,వచ్చిన కమిషన్లు బాధితుడికి క్రియేట్ చేసిన వాలెట్‌లో చూపిస్తూ వచ్చాడు.దీంతో బాధితుడు తాను పెట్టిన రూ.ఏడు లక్షల 48 వేలతో పాటు కమిషన్ ఇవ్వాలని అడగడంతో అపరిచిత వ్యక్తి స్పందించలేదు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, అనంతరం సోమవారం అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

ఎమ్మెల్యే గాంధీకే మా మద్దతు

వెంకటేశ్వరనగర్ సగర సంఘం నాయకులు



ఎమ్మెల్యే గాంధీని కలిసిన సగర సంఘం సభ్యులు

ఆల్విన్‌కాలనీ: బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీకి జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్ సగర సంఘం మద్దతు తెలుపుతూ చేసిన తీర్మానం పత్రాన్ని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి గాంధీకి ఆయన నివాసంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ గాంధీనే మళ్లి గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



హెచ్‌యంటి హిల్స్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో హెచ్‌యంటీహిల్స్ కాలనీలో సోమవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను నమ్మొద్దు

- ప్రతిపక్షాలను చిత్తుగా ఓడించండి
- పటాన్‌చెరు ప్రగతిని వివరించండి
- సమష్టిగా పనిచేస్తే బీఆర్‌ఎస్‌దే విజయం
- ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



ఎన్నికల ప్రచార సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నమ్మొద్దని, పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు డివిజన్ బీఆర్‌ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 405 బూత్‌లలో 3,97,237 మంది ఓటర్లు ఉన్నారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు తప్పనిసరిగా బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమన్వయంతో పనిచేస్తే లక్ష మెజారిటీతో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపానదేవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం.. అమీన్‌పూర్..

నాలుగు సంవత్సరాల్లో అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీ, లాలబావి కాలనీ, భరత్‌నగర్ కాలనీ, సాయిఅంబికా కాలనీ, బృందావన్ టీచర్స్ కాలనీ, ఇండస్ వ్యాలీ హోమ్స్ తదితర కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆయా వార్డుల సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి..

పటాన్‌చెరు టౌన్: అభివృద్ధిని చూసి మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని చాకలిబస్తీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో పాటు మహిపాల్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీను, రాజన్ సింగ్, ముత్యాలు, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బొల్లారం యువకులు

పటాన్‌చెరు: పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన సురేష్, మారుతి, హాసన్ పాషా, అవినాష్ తదితరులు బొల్లారం సీనియర్ నాయకులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ విజయానికి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు వరప్రసాద్‌రెడ్డి, గోపాలమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఏఎస్ఐ ఆందయ్య కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇంద్రేశంకు చెందిన శివకుమార్ (31)మోటార్ మెకానిక్ . ఈనెల 10వ తేదీన తన బైక్‌పై ఇంద్రదేశం నుండి పటాన్‌చెరు శివారులోని ఏపీఆర్‌కు వెళ్తుండగా, సర్వీస్ రోడ్డు సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు.దీంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు.

బీజేపీకే ఆదరణ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మసీద్‌బండ కార్యాలయంలో బీజేపీలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఒకటేనని ప్రజలకు అర్థమయ్యిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీరామ్‌నగర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం

శ్రీరామ్‌నగర్ కాలనీలో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఎం భిక్షపతియాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు యువత బీజేపీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. పాత, కొత్త కలయికతో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.



భిక్షపతి యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలువురు

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంటెస్టెట్ కార్పొరేటర్ నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌యస్ నాయకులు భారతమ్మ, శివరాత్రి రవికుమార్, కృష్ణస్వామి తదితరులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా, గృహలక్ష్మీ, యువ వికాసం, వృద్ధులకు, వికాలంగులకు చేయూత, 6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్, చిరుమర్తి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు,గల్లా రమేష్, పరశురాములు, మూకయ్య, నాగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అందుబాటులో ఉంటా..

కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతున్న జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి: ఓటు వేసి గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంత్‌నగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో పెట్టిన గ్యారంటీ స్కీంలతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.